పూలేకు ఘన నివాళి

మెట్‌పల్లి:పట్టణంలో పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

- జిల్లా వ్యాప్తంగా వర్ధంతి కార్యక్రమం
- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, నాయకులు

జగిత్యాల/మెట్‌పల్లి/జగిత్యాలరూరల్/కోరుట్ల/కథలాపూర్, నవంబర్ 28: జిల్లా వ్యాప్తంగా గురువారం మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతిని ప్రజాప్రతినిధులు, ఆయా సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. కాగా, జగిత్యాలలోని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా సమావేశ మందిరంలో పూలే చిత్రపటానికి సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్, సభ్యులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. పది మంది పేద వృద్ధులకు స్వెటర్లు, దుప్పట్లు అందించారు. కార్యక్రమంలో టీబీసీ జేఏసీ ఉపాధ్యక్షుడు సింగం భాస్కర్, సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి ప్రకాశ్ రావు, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా సహ అధ్యక్షుడు హన్మంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, ఉపాధ్యక్షుడు ఎండీ యాకూబ్, బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు కొండ లక్ష్మణ్, మహిళా జేఏసీ జిల్లా నాయకులు కస్తూరి, శ్రీమంజరి, గంగం జలజ, వివిధ సంఘాల ప్రతినిధులు అశోక్ రావు, సత్యనారాయణ, కిషన్ రావు, సూర్యనారాయణ, విటల్, గంగాధర్, బక్క శెట్టి లక్ష్మి, విజయ, సింగం పద్మ పాల్గొన్నారు. అలాగే, పూలే చిత్రపటానికి బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ముకేష్ ఖన్నా, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గంగం జలజ, వరద సాయి, పెండం గంగాధర్, రాజు, కుమార్, వంశీ, రామ్, ప్రదీప్ పాల్గొన్నారు. మెట్‌పల్లి పట్టణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలే వర్ధంతి నిర్వహించారు. పూలే చిత్రపటానికి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి అరుణ్‌కుమార్, బార్ అసోసియేషన్ సభ్యులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, న్యాయవాదులు పాల్గొన్నారు. అలాగే, పట్టణంలోని పూలే విగ్రహానికి బీసీ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ నియోజకవర్గ కన్వీనర్ పుప్పాల లింబాద్రి, మాజీ ఎంపీపీ తొగిటి అంజయ్య, మాజీ జడ్పీటీసీ ఆకుల లింగారెడ్డి, నాయకులు ఆకుల ప్రవీణ్, దోమకొండ రమేశ్, జాజాల రాజగోపాల్, జెట్టి నరేందర్, రవిగౌడ్, షేర్ నర్సారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు, గంగాధర్, రాజం, సత్యనారాయణ, వెంకటేశ్ గౌడ్, నర్సయ్య, శంకర్, నయీం, లక్ష్మీనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కథలాపూర్‌లో పూలే చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేశ్‌గౌడ్, నాయకులు మైస శ్రీధర్, భీమ్‌రావు, నరేశ్, వెంకటేశ్, కృష్ణ, సతీశ్‌గౌడ్, రంజిత్, గంగారెడ్డి, హరీశ్ పూల మాలలు వేసి నివాళులర్పించారు.

పెన్షనర్లకు ఆదాయపు పన్ను మినహాయించాలి

కోరుట్ల, నవంబర్ 28: కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ కోరారు. పట్టణంలోని సంఘం కార్యాలయంలో గురువారం ఆయన అసోసియేషన్ సభ్యులతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ తీర్మానం చేశారు. సమావేశంలో నాయకులు శివానందం, రాజ్‌మోహన్, లక్ష్మీనారాయణ, సైఫొద్దీన్, హన్మంతరెడ్డి, ప్రకాశ్ రావు, గంగారాం, సాబిత్ అలీ, రాజయ్య, మల్కయ్య, లక్ష్మీకాంతం పాల్గొన్నారు.

పోలీస్ అధికారులతో మాట్లాడుతున్న ఎస్పీ అశోక్‌కుమార్

గంజాయి క్రయవిక్రయాలను అరికట్టాలి

- ఎస్పీ అశోక్‌కుమార్
- పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 28: జిల్లాలో గంజాయి క్రయవిక్రయాలు, రవాణాను పూర్తిగా అరికట్టాలని ఎస్పీ అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో గురువారం ఆయన పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ, జిల్లా, రాష్ట్ర సరిహద్దుల నుంచి జిల్లాకు రవాణా అవుతున్న, జిల్లాలో సాగుతున్న గంజాయి క్రయవిక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రమాదాల నివారణకు ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించే నిబంధనను జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలన్నారు. రౌడీ, హిస్టరీ షీటర్లపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్లలో నమోదయ్యే ప్రతి కేసును క్షుణ్ణంగా పరిశీలించి, వేగవంతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. పోలీస్ స్టేషన్లలో కేసులు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీంరావు, డీఎస్పీలు రవీంద్రకుమార్, రఘుచందర్, రాములు, ఎస్‌బీ, ఐటీకోర్ ఇన్‌స్పెక్టర్లు ఆరీఫ్ అలీఖాన్, రఫీక్ ఖాన్, సీఐలు రాంనర్సింహారెడ్డి, నీలం రవి, నిరంజన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సురేశ్, ఎస్ఐలు, డీసీఆర్‌బీ, ఐటీ కోర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అలాగే, జగిత్యాల డీసీఆర్‌బీ డీఎస్పీగా గురువారం బాధ్యతలు స్వీకరించిన సురేశ్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ అశోక్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

పట్టణంలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 11న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, యువత సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ అశోక్ కుమార్ కోరారు. మెగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఐటీ, నాన్ ఐటీ, బ్యాంకింగ్, ఫార్మసీ, తదితర కంపెనీల్లో 2 వేల మందికి ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా కంపెనీల ప్రతినిధులు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి, ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామకపత్రాలు అందజేస్తారన్నారు. ఆసక్తి గల యువతీయువకులు క్యూఆర్ కోడ్ ద్వారా లేదా స్వయంగా వచ్చి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. సందేహాలుంటే సమీపంలోని పోలీస్ స్టేషన్లలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీంరావు, డీఎస్పీలు రవీంద్రకుమార్, రఘుచందర్, రాములు, ఆర్ఐ కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కార్తీక మాస వన భోజనాలు

జగిత్యాల, నవంబర్ 28: జగిత్యాల ఆర్టీసీ డిపో ప్రాంగణంలో గురువారం సామూహిక కార్తీక మాస వన భోజనాలు కార్యక్రమం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా ఆర్టీసీ ఉద్యోగులు, కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం డిపో మేనేజర్ సునీత సిబ్బందికి స్వయంగా అన్నం వడ్డించారు. ట్రాఫిక్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఆఫీస్ సూపరింటెండెంట్ జగదీశ్వరి, మెయింటనెన్స్ ఇన్‌చార్జి విజయ్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ శేఖర్, హైర్ బస్ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుధాకర్ రావు, రామారావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కోరుట్ల, నవంబర్ 28: పట్టణంలో ఆర్టీసీ ఉద్యోగులు గురువారం కార్తీక మాస వన భోజనాలు చేశారు. ఈసందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే, పట్టణంలోని జైభవానీ సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాస వన భోజనాలు ఉసిరి చెట్టు కింద జరుపుకొన్నారు. ఈ కార్యక్రమాల్లో డిపో మేనేజర్ మనోహర్, ఉద్యోగులు, సంఘం సభ్యురాళ్లు శోభారాణి, సునీత, శ్రీవాణి, స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

పెగడపల్లి: కరుణాకర్‌రెడ్డిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత రవీందర్‌సింగ్

పెగడపల్లి, నవంబర్ 28: పెగడపల్లి మండలం నామాపూర్ మాజీ సర్పంచ్ ఇనుగాండ్ల కరుణాకర్‌రెడ్డి తండ్రి మల్లారెడ్డి ఇటీవల మృతి చెందాడు. కాగా, కరుణాకర్‌రెడ్డిని గురువారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. అలాగే, బీఆర్ఎస్ నాయకుడు కటుకం దేవయ్య భార్య ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సర్దార్ రవీందర్ సింగ్, మండలాధ్యక్షుడు లోక మల్లారెడ్డి, నాయకులు పెద్ది సంతోష్, నగావత్ తిరుపతినాయక్, నారెడ్డి రాజిరెడ్డి, రంగు శ్రీనివాస్‌గౌడ్, ఉప్పలంచ లక్ష్మణ్, బాల్సాని శ్రీనివాస్‌గౌడ్, సాయిని రవీందర్, మడిగెల తిరుపతి, నాగుల రాజశేఖర్‌గౌడ్, వెల్మ సత్యనారాయణరెడ్డి, నేరెళ్ల గంగాధర్‌గౌడ్, శ్రీరాం కరుణాకర్, మేర కనకయ్య, తిరుమల్ తదితరులున్నారు.

గొల్లపల్లి, నవంబర్ 28: మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన గడ్డం గంగరాజు ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని గురువారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. ఆయన వెంట చెందోలి ప్యాక్స్ చైర్మన్ వెంకటమాధవరావు, మాజీ జడ్పీటీసీ జలంధర్, నాయకులు కిషన్, అవారి చందు, రఘుపతి తదితరులున్నారు.

జీవన్‌రెడ్డికే ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలి

హైదరాబాద్, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ): మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టికెట్ సిట్టింగ్ ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డికే ఇవ్వాలని ఆయా జిల్లాల నేతలు ప్రతిపాదించారు. గురువారం గాంధీభవన్‌లో ఈ నాలుగు జిల్లాల కాంగ్రెస్ నేతలు సమావేశమై ఎమ్మెల్సీ టికెట్‌పై చర్చించారు. ఈ సందర్భంగా మెజార్టీ నేతలు మళ్లీ జీవన్‌రెడ్డికే టికెట్ ఇవ్వాలని ప్రతిపాదించినట్లు షబ్బీర్ అలీ తెలిపారు. అయితే, దీనిపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి స్పందిస్తూ.. అధిష్ఠానం ఆదేశిస్తే పోటీ చేస్తానని చెప్పినట్టు తెలిసింది.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మేడిపల్లి, నవంబర్ 28: భీమారం మండలం గోవిందారం గ్రామానికి చెందిన సీహెచ్ పుష్పలత, ఎస్ గంగారాం, ఎల్ రాజశేఖర్, ఎస్ వెంకటేశ్‌కు రూ. 60 వేల చొప్పున, లింగమ్మకు రూ. 54 వేలు, బీ సుమలతకు రూ. 15 వేలు, ఏ రాజశేఖర్‌కు రూ. 16 వేలు, దినేశ్‌కు రూ. 14 వేలు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, లబ్ధిదారులకు మాజీ సర్పంచ్ కరండ్ల మధుకర్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వనపర్తి దశరథం, రాగిటి గంగాధర్, బండపల్లి గణేశ్, మల్యాల భూమలింగం తదితరులు పాల్గొన్నారు.

బోనాల పండుగలో విషాదం

- పోతరాజు విన్యాసాలు చేస్తుండగా గుండెపోటుతో ఒకరి మృతి

రాయికల్, నవంబర్ 28: రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో గురువారం పలు కుల సంఘాల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు చేయగా, పోతరాజు బోధనపు గంగాధర్(60) గుండెపోటుతో మృతిచెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్లీపూర్ గ్రామంలో పలు కుల సంఘాల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు చేశారు. మహిళలు నెత్తిన బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయానికి వెళ్తున్న క్రమంలో బోధనపు గంగాధర్ పోతరాజు విన్యాసాలు చేస్తుండగా, ఒక్కసారిగా చాతిలో నొప్పి రావడంతో కుప్పకూలిపడిపోయాడు. గమనించిన స్థానికులు గంగాధర్‌కు సీపీఆర్ చేశారు. అనంతరం దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. దీంతో గ్రామంలో విషాదం నెలకొంది.

రాష్ట్ర స్థాయి క్యారం పోటీల్లో యువతి ప్రతిభ

కోరుట్ల, నవంబర్ 28: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్యారం బోర్డు పోటీల్లో పట్టణానికి చెందిన రజినీ ప్రతిభ చూపి ప్రథమ స్థానంలో నిలిచింది. రజినీకి దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ అవార్డు, ప్రశంసా పత్రం అందజేశారు. కాగా, రజినీకి పలువురు అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు టై, బెల్టులు అందజేత

గొల్లపల్లి, నవంబర్ 28: గొల్లపల్లి మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు అధ్యాపకుడు సతీశ్‌కుమార్ రూ. 25 వేలతో టై, బెల్టు, ఐడీ కార్డులు తయారు చేయించి, గురువారం ప్రిన్సిపాల్ రవి చేతుల మీదుగా అందజేశారు. అధ్యాపకుడికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

బావిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

గొల్లపల్లి, నవంబర్ 28: చిల్వకోడూర్ గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో గురువారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. చిల్వకోడూర్‌కు చెందిన ఓ రైతు గురువారం తన పొలం వద్దకు వెళ్లాడు. వ్యవసాయ బావిలో మృతదేహం కనిపించింది. పోలీసులకు సమాచారం ఇవ్వగా, ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతదేహాన్ని బయటకు తీసి పరిశీలించగా, నలుపు రంగు ప్యాంటు, నలుపు రంగు అంగీ ధరించాడని, కుడి చేతిపై సౌజన్య, ఎడమ చేతిపై దిక్కులు సూచించే టాటూ ఉన్నట్లు పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు ధర్మపురి సీఐ సెల్ 87126 56817, గొల్లపల్లి ఎస్ఐ సెల్ నంబర్ 87126 56826కు సమాచారం అందించాలని కోరారు.

మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

కథలాపూర్, నవంబర్ 28: మండల కేంద్రంలో గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యుల, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన కలిగి ఉండాలి

మారుతీనగర్, నవంబర్ 28: విద్యార్థులు చదువుతో పాటు పోషకాహారంపై అవగాహన కలిగి ఉండాలని ఆర్డీవో శ్రీనివాస్ సూచించారు. మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించగా, ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను తయారు చేసి ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను బాధ్యులను చేయడం సరికాదు

రాయికల్, నవంబర్ 28: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో ఉపాధ్యాయులను పూర్తి బాధ్యులను చేయడం సరి కాదని పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినపెల్లి ఆనంద్ రావు, యాళ్ల అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. రాయికల్ మండలం కుమ్మరిపెల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సింగని రాందాస్‌కు గురువారం ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయగా, వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మధ్యాహ్న భోజనం తిని విద్యార్థులు అస్వస్థత కావడంతో ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడం బాధాకరమన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా రాందాస్‌ను పీఆర్టీయూ నాయకులు, నేతాజీ యూత్ నాయకులు, మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు శాలువాలతో సన్మానించారు. సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కన్నావేని మల్లారెడ్డి, మండలాధ్యక్షుడు గంగరాజం, నర్సయ్య, అభయ్ రాజ్, రామస్వామి, సతీశ్, హరికృష్ణ, రాజేశం, సదాశివ్ పాల్గొన్నారు.

పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

జగిత్యాల, నవంబర్ 28: జగిత్యాలలో జిల్లా విద్యాధికారిగా రాముని గురువారం ఏఐఎస్ఎఫ్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. జగిత్యాలలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఓ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నితిన్ మచ్చ, మంద రాకేశ్, తోట రాజేశ్, ప్రణయ్, నరేశ్, ఫర్హాన్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలు

వెల్గటూర్, నవంబర్ 28: స్తంభంపల్లి శివారులో ఆటో, కారు ఢీకొన్న ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా ఇటిక్యాలకు చెందిన ఇందారపు కిరణ్, మేడి శ్రీదర్, మేడి సతీశ్, గోపతి కిశోర్ కరీంనగర్ నుంచి ఆటోలో వెళ్తున్నారు. కాగా, రాయపట్నం నుంచి ఎదురుగా వస్తున్న కారు స్తంభంపల్లి శివారులో ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 అంబులెన్సులో దవాఖానకు తరలించారు.

వైభవంగా గోదావరి హారతి

ధర్మపురి, నవంబర్ 28: ధర్మపురి క్షేత్రంలో కార్తీక మాసం పురస్కరించుకొని గోదావరి మాతకు హారతి కార్యక్రమాన్ని గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. మొదట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుంచి గోదావరి నది వరకు పండితులు, అర్చకులు, భక్తులు హరినామస్మరణ సంకీర్తనలతో శోభాయాత్రగా చేరుకున్నారు. గోదావరి పుష్కరఘాట్లపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద పండితులు గోదావరి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో కలిసి గోదావరి నదికి హారతి ఇచ్చారు. అనంతరం నదిలో కార్తీక దీపాలను వదిలి భక్తి ప్రవత్తులను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, అర్చకుడు నంబి శ్రీనివాసాచార్యులు, శారద, వాసవీ మహిళా మండలి సభ్యులు, తిరుమల సేవాగ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

మల్లాపూర్, నవంబర్ 28: కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. మండలంలోని ముత్యంపేట, కుస్తూపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. మల్లాపూర్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాల, కస్తూర్బాలో విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని, తూకం వేసిన ధాన్యం బస్తాలను కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. రైతులు అమ్మిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, డబ్బులు బ్యాంక్ ఖాతాల్లో పడేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడంతో పాటు పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో డీఆర్డీవో రఘువరన్, డీఈవో రాము, ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ వీర్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

'పది'లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

జగిత్యాల టౌన్, నవంబర్ 28: పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి రాము సూచించారు. జిల్లా కేంద్రంలోని టీచర్స్ భవన్‌లో గురువారం మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ 4న నిర్వహించే నాస్ పరీక్షకు 3, 6, 9వ తరగతి విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాఠశాలను ప్రతి రోజూ సందర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారులు సత్యనారాయణ, రాజేశ్, మహేశ్, జిల్లా డీసీఈబీ సెక్రటరీ మురళిమోహన్‌చారి, ఎంఈవోలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

పెగడపల్లి, నవంబర్ 28: ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత ఆదేశించారు. మండల కేంద్రంలోని జడ్పీ, ప్రాథమిక పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రంలో మధ్యాహ్న భోజనాన్ని గురువారం ఆమె పరిశీలించారు. అలాగే, బతికపల్లి, మద్దులపల్లి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్, డీటీ రాజశేఖర్, ఆర్ఐ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

పూలేను యువత ఆదర్శంగా తీసుకోవాలి

పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

మారుతీనగర్, నవంబర్ 28: సాంఘిక విప్లవ పితామహుడు మహాత్మాజ్యోతిబా పూలే అని, ఆయనను యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. పూలే వర్ధంతిని పురస్కరించుకొని మెట్‌పల్లి పట్టణంలోని పెట్రోల్ బంక్ జాతీయ రహదారి వద్ద గల ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూల మాల నివాళులర్పించారు. అలాగే, మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో పూలే చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ అధ్యక్షురాలు రాణవేని సుజాత, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా విద్యాధికారిని కలిసిన అథ్లెటిక్స్ సభ్యులు

జగిత్యాల, నవంబర్ 28: జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు గురువారం జిల్లా విద్యాధికారి రాముని మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ, జిల్లాలో క్రీడారంగం అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రామదాస్, అంజయ్య, కోశాధికారి కొమురయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు

మెట్‌పల్లి, నవంబర్ 28: రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో గురువారం ఆయన డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ, మార్కెట్‌లో ఇప్పటి వరకు 10 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని, వేంపేటలో సన్న వడ్లు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌ను జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తామన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, ఏ